




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

గురువారం| 14 ఆగస్టు 2025 పేజీలు 8





ఉగ్రరూపం దాల్చిన కుందూనది



గుండ్లదర్రి బ్రిడ్జిపై ప్రవహిస్తున్న వరదనీరు

## వీడని వాన..

# ఆందోళనలో రైతన్న



పొలంలో వర్షపునీరు నిలువ ఉన్న దృశ్యం,విద్యుత్ స్తంభం పడిపోయిన దృశ్యం


- ఉమ్మడి జిల్లాలో కురుస్తున్న వర్షాలు
- తడిచి ముద్దయిన కర్నూలు నగరం
- అప్రమత్తంగా ఉండాలన్న అధికార యంత్రాంగం
- పొంగి పొర్లుతున్న వాగులు,వంకలు
- శ్రీశైలం నుండి ఏడు గేట్ల ద్వారా సాగర్‌కు కృష్ణమ్మ పరుగులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** అల్పపీడనం ప్రభావం ఉమ్మడి కర్నూలు జిల్లాపై పడింది. నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ఫలితంగా జనజీవనం అతలాకుతలమైంది. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. బుధవారం కూడా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షాలు నమోదయ్యాయి. జూన్, జూలై నెలల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువగా వర్షాలు నమోదైతే ఆగస్టు రెండవ వారానికి సాధారణ వర్షాన్ని మించి వర్షాలు నమోదయ్యాయి. ఆగస్టులో 48.7 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావలసి ఉండగా, 13వ తేదీ వరకు 132 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. 171 శాతం మేర అధిక వర్షాలు నమోద య్యాయి.

మిగతా 2లో

## తెరపైకి 'ఆదోని' జిల్లా

- ఆరు నెలల్లో తుది రూపు
- అమరావతిలో సమావేశమైన మంత్రివర్గ ఉప సంఘం





**కర్నూలు, మేజర్‌న్యూస్ బ్యూరో :** జిల్లాల పునర్వ్యవస్థీకరణకు అడుగులు పడుతున్నాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గాన్ని జిల్లాగా మార్చిన విషయం తెలిసిందే. జిల్లాల విభజన శాస్త్రీయంగా జరగలేదన్న ఆందోళన అప్పట్లోనే వ్యక్తమైనా వైకాపా ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదు. కొత్తగా ఏర్పాటైన జిల్లాల ప్రజలు జిల్లా కేంద్రం దూరంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా అప్పట్లో కర్నూలు, నంద్యాల రెండు జిల్లాలుగా విభజించారు. నంద్యాల జిల్లాలోకి వెళ్లిన నందికొట్కూరు, డోన్ నియోజకవర్గాల ప్రజలు తమకు జిల్లా కేంద్రం చాలా దూరమవుతోందని, సమీపంలోనే ఉన్న కర్నూలు జిల్లాలో తమను విలీనం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి సమస్యను రాష్ట్ర వ్యాప్తంగా చాలా జిల్లాల ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రజల ఇబ్బందులను గమనించిన కూటమి ప్రభుత్వం జిల్లాల పునర్వ్యవస్థీకరణకు నడుం బిగించింది. మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, నిమ్మల రామానాయుడు, బిసి జనార్ధన్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్‌లతో ఉప సంఘాన్ని నియమించింది. ఈ కమిటి కార్యక్షేత్రంలో కూడా పర్యటించబోతోంది. గ్రామాల పేర్ల మార్పు, మండలాల పరిధి మార్చడం, జిల్లాలను పునర్వ్యస్థీకరించడం లాంటి అంశాలపై మంత్రి ఉపసంఘం దృష్టి కేంద్రీకరించబోతోంది.

మిగతా 2లో

### శ్రీశైలం డ్యాం ఏడు గేట్లు

## ఎత్తివేత

- స్వల్పంగా తగ్గిన వరద ప్రవాహం
- ఇన్ ఫ్లో 1,37,399 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 2,54,784 క్యూసెక్కులు



శ్రీశైలం డ్యాం ఏడు గేట్ల నుండి నాగార్జున సాగర్‌కు నీరు విడుదల అవుతున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి బుధవారం సాయంత్రం వరద ప్రవాహం స్వల్పంగా తగ్గింది. మంగళవారం ఉదయం నాలుగు గేట్ల ద్వారా నాలుగు గేట్ల ద్వారా నీటి విడుదలను ప్రారంభించిన అధికారులు బుధవారం ఉదయం మరో రెండు గేట్లను సాయంత్రం ఒక గేటును మొత్తం 7 గేట్ల ద్వారా నాగార్జున సాగర్కు నీటి విడుదల చేపట్టారు. 7 గేట్లను పది అడుగులు మేర ఎత్తి 1,89,133 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.

మిగతా 2లో

### శ్రీమఠంలో రాయలు వారికి

## అశ్వవాహనసేవ

- మూలారాములకు విశిష్ట పూజలు
- ఆరవరోజు సప్తరాత్రోత్సవాల్లో విశేష అలంకరణలో బృందావనం

**మంత్రాలయం , మేజర్ న్యూస్ :** శ్రీ మఠంలో కొలువైన శ్రీ రాఘవేంద్ర స్వాముల 354వ సప్త రాత్రోత్సవాల్లో బాగంగా ఆరవ రోజు బుదవారం శ్రీ మఠం పీఠాదిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు స్వామీ ముందుగా మూలా రాములకు పాద పూజ చేపట్టారు. అనంతరం రాఘవేంద్రులు వెలసినమూల బృందావనానికి పంచామృతాభిషేకం, అర్చన, విశేష పుష్ప అలంకారణ చేపట్టి

మిగతా 2లో



స్వామివారికి అశ్వవాహన సేవ నిర్వహిస్తున్న దృశ్యం

### వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం

## అప్రమత్తంగా ఉండాలి

- రిజర్వాయర్లు,లోతట్టు ప్రాంతాలు,పాత బ్రిడ్జిలు పరిశీలించాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో గత రెండు, మూడు రోజులుగా అధిక వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. జూన్, జూలైలో సాధారణ వర్షపాతం నమోదైనప్పటికీ ఆగస్టులో ఇప్పటివరకు 146.5మి.మీల వర్షపాతం నమోదైందన్నారు. ఇది సాధారణం కంటే 27శాతం ఎక్కువ అని తెలియజేశారు. కర్నూలు అర్బన్, రూరల్, కల్లూరు, చిప్పగిరి, హాలహర్వి,

మిగతా 2లో



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# వీడని వాన..ఆందోళనలో రైతన్న

(మొదటి పేజీ తరువాయి)

జూన్‌లో 4 శాతం తక్కువగా, జులైలో 16శాతం తక్కువగా వర్షాలు నమోదు కాగా, ఆగస్టులో మాత్రం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు నమోదయ్యాయి. ఫలితంగా రైతులు వేసిన పంటలు కుళ్లిపోయే పరిస్థితి తలెత్తింది. విరామం లేకుండా కురుస్తున్న వర్షాలతో రైతు ఈ ఏడు పచ్చి కరవుకు బలయ్యే పరిస్థితి కనిపిస్తోంది. దుక్కిదున్ని రైతన్న వేసిన విత్తులు మొలక దశలోనే కుళ్లిపోతున్నాయి. ఇది రైతులను కుంగదీస్తోంది.

**ముద్దయిన కర్నూలు నగరం :** జిల్లా కేంద్రమైన కర్నూలు నగరం నాలుగు రోజులుగా తడిచి ముద్దవుతోంది. బుధవారం తెల్లవారుజాము నుండి కర్నూలు అర్బన్‌లో 41.4 మిల్లీమీటర్లు, రూరల్‌లో 39.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో మురుగుకాలువలు పొంగి పొర్లుతున్నాయి. కర్నూలు నగరంలోని ప్రధాన రహదారులు మురుగు కాలువలుగా దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనదారులు ముఖ్యంగా పాదచారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మురుగుకాలువలను శుభ్రం చేయడంలో కెఎంసి వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. క్లీన్ కర్నూలు – గ్రీన్ కర్నూలు అంటూ చేస్తున్న ప్రకటనలు నినాదాలకే పరిమితమయ్యాయన్నది దీంతో స్పష్టమైంది. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను వాడద్దంటూ చేస్తున్న విజ్ఞప్తిని ప్రజలు ఎంత మాత్రం పట్టించుకోవడం లేదన్నది మురుగు నీరు రోడ్డుపైకి ఎక్కి ప్రవహిస్తున్న దారుణానికి కారణమన్నది అంగీకరించాల్సిన సత్యం. ప్రజలు నిర్లక్ష్యం చేస్తుంటే అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోన్న కారణంగా కర్నూలు నగరంలోని ప్రధాన రహదారులు మురుగునీటితో నిండిపోతున్నాయి. ఇక, కర్నూలు ఆర్టీసి బస్టాండ్‌లోకి భారీగా వర్షపు నీరు వచ్చి చేరుతోంది. బస్టాండ్‌లోని రోడ్డుపై వర్షపు నీరు నిలబడి పోతుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**శ్రీశైలం వద్ద 7 గేట్ల ఎత్తివేత :** శ్రీశైలానికి కృష్ణా, దాని ఉపనదులైన తుంగభద్ర, హంద్రీ నదుల నుండి పెద్ద ఎత్తున వరదనీరు చేరుతోంది. శ్రీశైలం జలాశయం వరదనీటితో పొంగి పొర్లుతోంది. దీంతో వస్తున్న నీటిని వస్తున్నట్లుగా నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటల సమయానికి 6 గేట్ల ద్వారా నీటిని విడుదల చేసిన అధికారులు ఆ తర్వాత మరో గేటు తెరిచి నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. బుధవారం సాయంకాలం నుండి 7 గేట్ల ద్వారా కృష్ణమ్మ సాగర్ వైపు పరుగులు తీస్తోంది. జూరాల నుండి విద్యుత్ ఉత్పత్తి అనంతరం 36,628 క్యూసెక్కులు, స్పిల్‌వే ద్వారా 54,352 క్యూసెక్కులు, సుంకేసుల నుండి తుంగభద్ర జలాలు 42,669 క్యూసెక్కులు, హంద్రీ నది నుండి 3,750 క్యూసెక్కుల వరదనీరు శ్రీశైలం వస్తోంది. ఇక, రెండు విద్యుత్ కేంద్రాలు విద్యుత్ ఉత్పత్తి కోసం 65,651 క్యూసెక్కుల నీరు వినియోగిస్తున్నాయి. స్పిల్ ద్వారా 1,89,113 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. తెలంగాణాలోని ఎంజి కెఎల్ఐతో పాటు పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుండి, మల్యాల వద్ద ఉన్న హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు కృష్ణా నది వరద జలాలను తరలిస్తున్నారు.

# శ్రీమఠంలో రాయలు వారికి అశ్వవాహనసేవ

(మొదటి పేజీ తరువాయి)

మహామంగళహారతిని బృందావనానికి అందించారు. ఉత్సవాల్లో భాగంగా మూలరాముల తో పాటు బృందావన ప్రతిమకు స్వర్ణ పల్లకోత్సవం చేపట్టారు. రాయలు వారి దర్శనంతో శ్రీ మఠం భక్తులు గోవిందానామ స్మరణతో మొక్కుకున్నారు.అలాగే సుజ్ఞా నేంద్ర తీర్థులు బృందావనానికి పూజలు చేపట్టారు. సాయంత్రం భక్తులకు దర్శనం అందిస్తూ గజవాహన సేవతో పాటు, చెక్క, రజత, స్వర్ణ, నవరత్న రథోత్సవాలపై మఠం వీధుల్లో ఉత్సవమూర్తిగా స్వాముల వారు దర్శనం అందించారు.



బృందావనం అలంకరోత్సవంలో మూలరాములకు పూజలు చేపడుతున్న పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు

# ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతో నాణ్యమైన కరెంటు

- ఎమ్మిగనూరు ప్రజలంతా ముందుకు రావాలి
- ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు సోలార్ పవర్ పై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కార్యక్రమం అమలుపై ఎస్ఈ ఉమాపతి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశం సందర్భంగా ఎమ్మెల్యే బీవీ. విలేకరులతో మాట్లాడారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం గృహ విని యోగదారులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. కరెంటు చార్జీల భారం పూర్తిగా తొలగిపోవడంతో పాటు సొంతంగా విద్యు త్ ను తయారు చేసుకుని దీని ద్వారా ప్రతి ఒక్కరు లబ్ది పొందే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకం అమలు కోసం ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ 1 కిలో వాట్ సామర్థ్యం కలిగిన ది ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని, ఇది ఏర్పాటు కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

కూడిన రుణాలను అందిస్తుందని ఎమ్మెల్యే బీవీ వివరించారు. సోలార్ పవర్ ను ఏర్పాటు చేసుకోవడం వల్ల కరెంట్ బిల్లు 90 శాతం తగ్గించుకోవచ్చని, తద్వారా ప్రభుత్వం ద్వారా పొందిన రుణానికి నగదు ను బ్యాంకుకు ఈఎంఐ ద్వారా చెల్లించటా నికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు. ప్రతి ఇంటిపై సోలార్ పవర్ 1 కిలో వాట్ నుంచి 3 కిలో వాట్ల వరకు ఏర్పాటు చేసుకోవడం వల్ల 25 సంవత్సరా ల పాటు వాటి మెయింటెనెన్స్ ను కంపెనీ చూసుకుంటుందని, 7 సంవత్సరాల పాటు ఇన్వెటర్‌గ్యారెంటీగాఉంటుందని, మేఘాలు కమ్మినా, వర్షాలు కురిసిన ఎలాంటి నష్టం ఉండదని ఇలాంటి గొప్ప పథకాన్ని ఎమ్మిగ నూరు నియోజకవర్గ ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గ్రామీణ, పట్టణ ప్రజ లందరికీ నాణ్యమైన విద్యుత్‌ను అందిం చేందుకు 220 కె.వి సబ్ స్టేషన్ ను బన వాసి వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. అదేవిధంగా రాగి మాను దొడ్డి, గాజులదిన్నె, పెద్దమరివీడు గ్రామాలలో 33 కె.విసబ్ స్టేషన్‌లను కుడాఏర్పాటు చేయట ం జరుగుతుందని దీని ద్వారా రైతులకు త్రీఫేస్ ద్వారా మూడు మండలాల వారికి ఆర్డీఎస్ ద్వారా నీరు అందుతుందని ఎమ్మె ల్యే బీవీ వివరించారు. ఎమ్మిగనూరు నియో జకవర్గానికి సబ్ స్టేషన్లు మంజూరు చేయటంలో ఎంతో సహకారం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వ రరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావే శంలో ఈఈ విశ్వశాంతి స్వరూప్, డిఈ నాగేంద్రప్రసాద్,ఏడి, ఏఈలు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ ఎస్సై సరస్వతి అన్నారు. పట్టణంలోని అనంత కళాశాలలో బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల తమ జీవితాలను చేజేతులా నాశనం చేసుకుంటారని విద్యార్థులకు తెలియజేశారు. అనంత రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు అనుసరించాల్సిన విధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కొల్లం నరసింహ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శంకరాచారి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని మత్తు పదార్థాల నిర్మూలనకు ఎల్లవేళలా తమ కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# తెరపైకి 'ఆదోని' జిల్లా

(మొదటి పేజీ తరువాయి)

ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన తర్వాత ఒక నిర్ణయం తీసుకోబోతున్నారు. వచ్చే ఏడాది జనవరిలోనే ఈ వ్యవహారంపై తుది నిర్ణయం తీసుకో వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో చాలా కాలంగా ఆదోని ప్రజలు కోరుకుంటున్న జిల్లా కూడా సాకారామవుతుందని వినిపిస్తోంది.

ఉమ్మడి కర్నూలు జిల్లాను వైకాపా ప్రభుత్వం రెండు జిల్లాలుగా విభజించింది. ఇది శాస్త్రీయంగా లేదన్న మాట అందరినోటా వినిపిస్తోంది. కూటమి ప్రభుత్వం ఉమ్మడి కర్నూలు జిల్లాను మూడు జిల్లాలుగా విభజించవచ్చన్న వార్తలు వినిపిస్తున్నాయి. తెదేపా శ్రేణులు కూడా దీనిపై లీకులు ఇస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 26 జిల్లాలను 32 జిల్లాలుగా విభజించబోతున్నారంటూ తెదేపా అధికారిక గ్రూపుల్లో సమాచారం లీక్ చేస్తున్నారు. కొత్తగా ఏర్పాటయ్యే 6 జిల్లాల్లో ఆదోని కూడా ఒకటి కాబోతోందన్నది అనధికారికంగా అందుతున్న సమాచారం. ఈ వార్తలు వాస్తవరూపం దాలిస్తే ఉమ్మడి కర్నూలు జిల్లా మూడు జిల్లాలుగా మారుతుంది. 14 అసెంబ్లీ నియోజకవర్గాలున్న ఉమ్మడి కర్నూలు జిల్లాలో మూడు జిల్లాలు ఏర్పాటైతే ఒక్కో జిల్లాకు నాలుగు లేదా ఐదు నియోజకవర్గాలుండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం నంద్యాల జిల్లాలో ఉన్న నందికొట్కూరు, డోన్ నియోజకవర్గాలను కర్నూలు జిల్లాలో కలిపే అవకాశం ఉంది. నందికొట్కూరు, డోన్, కర్నూలు, కోడుమూరు, పాణ్యం నియోజకవర్గాలతో కలిపి కర్నూలు జిల్లా ఏర్పాటవుతుందని భావిస్తున్నారు. ఇక, కొత్తగా ఆదోని జిల్లా ఏర్పాటైతే ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ, మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గాలు ఆ జిల్లా పరిధిలో ఉండవచ్చని అంటున్నారు. ప్రస్తుతం పాణ్యం నియోజకవర్గంలో కొంత భాగం నంద్యాలలో, మరికొంత భాగం కర్నూలు జిల్లాలో ఉంది. జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత కూడా దీన్ని ఇలాగే కొనసాగిస్తారని తెలుస్తోంది. పాణ్యం నియోజకవర్గంలోని పాణ్యం, గడివేముల మండలాలో నంద్యాలకు సమీపంలో ఉండగా, కల్లూరు, ఓర్వకల్లు జిల్లా కేంద్రమైన కర్నూలుకు సమీపంలో ఉన్నాయి. దీంతో ఈ రెండు మండలాలను కర్నూలు జిల్లాలో కలిపారు. మరి ఇప్పుడు మార్పుల్లో ఇది ఇలాగే ఉంటుందని అంటున్నారు. వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని భావిస్తున్న నేపథ్యంలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంట్ స్థానాలతో పెద్దదిగా ఉన్న ఉమ్మడి జిల్లా స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల తర్వాత మూడు చిన్న జిల్లాలుగా మారబోతోంది. ఇక, ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలోని కొన్ని మండలాల భౌగోళిక విస్తీర్ణం కూడా మారబోతోందని, అలాగే కొన్ని గ్రామాల పేర్లు కూడా మారతాయని తెలుస్తోంది.

# శ్రీశైలం డ్యాం ఏడు గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

అదనంగా జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 65,651 క్యూసెక్కులు మొత్తంగా శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్కు 2,54,784 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జూరాల, సుంకేసుల, హంద్రీ ప్రాజెక్టుల ద్వారా 1,37,399 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైలానికి చేరుతోంది.దీంతో డ్యామ్ నీటిమట్టం 882.70 అడుగుల నీటి నిల్వ సామర్థ్యం 202.0500 టీఎంసీలుగా నమోదైంది. జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 32 వేల క్యూసెక్కులు,హెచ్ ఎన్ ఎస్ఎస్ కు 2,818 క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 546 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 30,596 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 15.210 మిలియన్ యూనిట్లు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 39,443 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 16.820 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.జలాశయానికి వరద ప్రవాహం తగ్గటంతో రెండు గేట్లను మూసివేసే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆలూరు, మద్దికెర, నందవరం మండలాల్లో అధిక వర్షాలు కురిశాయని వివరించారు. వచ్చే రెండు మూడురోజుల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రమాదాలు జరుగకుండ తక్షణ చర్యలు తీసుకునేలా సబ్‌కలెక్టర్లు, తహశీల్దార్లు, ఇరిగేషన్, ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. నదీ తీర ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉండే సూచనలు ఉంటాయి కాబట్టి ఆ ప్రాంతాల్లో చర్యలు మరింత పటిష్టంగా ఉండేలా చూడాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని, నీరు కలుషితం కాకుండ సదుపాయాలు ఏర్పాటు చేయాలని, వర్షాల కారణంగా విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేని పరిస్థితుల్లో సెలవులు ప్రకటించేలా డిఈఓ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కల్లూరులోని వీకర్‌సెక్షన్ కాలనీలో కటిక నిసార్ (24)అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తండ్రి కటికె మహమ్మద్ బాషా తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు వీకర్స్ సెక్షన్ కాలనీలో నివాసముంటూ మెకానిక్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నట్లు తండ్రి తెలిపారు. నిసార్ మాత్రం జీవాలు కాస్తూ జీవనం చేస్తూ ట్రాన్స్ జెండర్(హిజ్రా)గా మారడం కోసం తన తండ్రిని డబ్బులు అడిగితే లేవని చెప్పడంతో క్షణికావేశంలో ఇంట్లో బుధవారం మధ్యాహ్నం ఉరి వేసుకుని వేలాడుతుండగా గమనించిన బంధువులు వెంటనే దించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. తల్లిదండ్రులు పోలీస్ కేసు అవసరం లేదని తమ కుమారుడి శవాన్ని అంతిమ సంస్కారాల కోసం తమకు ఇప్పించాలని 4వ పట్టణ పోలీసులను లిఖితపూర్వంగా కోరారు.



మృతిచెందిన కటిక నిసార్

సూర్య www.suryaa.com



# విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాన్ని అందించాలి

**– జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా**



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాన్ని అందించగలిగితే ఉపాధి అవకాశాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌బాషా అన్నారు. బుధవారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియం నందు విద్యాశాఖ ఆద్వర్యంలో నిర్వహించిన స్కోలింగ్-బెల్లింగ్ బ్లాక్ అనే అంశంపై వర్క్‌షాప్ కార్యక్రమాన్ని డిఈఓ శామ్యూల్‌పాల్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి చెందే విధంగా యువతరం ముందుండి నడిపేలా అన్ని రకాల విద్యలను అందించాలన్నారు. ఫౌండేషన్ లిటరసీ, మౌలిక వసతుల కల్పన పలు అంశాలపై కూడా సూచనలు ఇచ్చారు. పిఎంశ్రీ పాఠశాలల నిర్మాణం తదితర అంశాలలో క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను వాటికి సంబంధించి సలహాలు, సూచనలు తెలియజేయాలని కోరారు. మౌలిక వసతుల కల్పనలో ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యా శాఖ అధికారులను కోరారు. కొందరు అధికారులు కిచెన్ షేడ్స్, కాంపౌండ్ వాల్, బాలికల టాయిలెట్‌లు కొన్ని సమస్యలున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. రూ.10లక్షలలోపు ఉన్న పనులను ఎస్టిమేషన్ ద్వారా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ సిఎంఓ డా. వై ధనరాజ్, మల్లయ్య, సురేంద్ర బాపూజీ, ఏఏఎంఓ రఫీ, జిసిడిఓ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతులున్న వాటినే అమ్మాలి

**– జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు**

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రతి ఎరువుల, పురుగుల మందుల దుకాణాల యజమానులు ప్రభుత్వ అనుమతులు ఉన్న ఎరువులను, పురుగుల మందులను మాత్రమే రైతులకు అమ్మకాలు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయాధికారి అంజనేయ నంద్యాలలోని ఎరువుల, పురుగుల మందు దుకాణాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా దుకాణంలోని ధృవపత్రాలను, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే యూరియా భౌతిక



స్టాక్ వివరాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు

నిలువలు, ఈ పాస్ మిషన్‌లలో ఉన్న స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. దుకాణాదారులకు వచ్చిన ఎరువుల స్టాక్‌లను, బిల్లులను పూర్తిగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఎరువుల దుకాణాదారులు వ్యవసాయ శాఖ నుంచి అనుమతులు ఉన్న ఎరువులను, పురుగుల మందులను మాత్రమే క్రమ, విక్రయాలు చేయాలని సూచించారు. స్టాక్ బోర్డు ప్రతి రోజూ అప్‌డేట్ చేయాలని అన్నారు. ఎరువులు, పురుగుల మందులు కొన్నప్రతి రైతుకి బిల్లు ఖచ్చితంగా ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఎరువుల దుఖాణాల యజమానులు తప్పని సరిగా ఐఎఫ్ఎంఎస్ మెషిన్‌లో, ఫిజికల్ స్టాక్ రిజిస్టర్ స్టాక్‌లు సమానంగా ఉండాలని అన్నారు. అలాగే ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి గరిష్ట చిల్లర ధర కన్నా ఎవరైనా ఎక్కువగా అమ్మితే వారిపై ఎఫ్‌సీవో 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ప్రమాదవశాత్తు కుందూ నదిలో పడి దివ్యాంగుడు మృతి



**బండి ఆత్మకూరు రూరల్ , మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన బండి ఆత్మకూరులో ప్రమాదవశాత్తు కుందునదిలో పడి వికలాంగుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలను మేరకు బుధవారం మధ్యాహ్నం బండి ఆత్మకూరు బస్టాండ్ దగ్గర కాలకృత్యాలు కోసం వెళ్లి ప్రమాదవశాత్తు కుందునది ప్రవాహానికి సగిలే రమణారెడ్డి అనే వికలాంగుడు కొట్టుకొని పోయాడన్నారు. కుందునదిలో గల్లంతయిన తర్వాత కొంత దూరం ఈత కొట్టాడని నది ప్రవాహం ఎక్కువగా ఉండడంతో కొట్టుకు వెళ్లాడని స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న తహసిల్దారు పద్మావతి, ఆర్ ఐ నరసింహులు, వీఆర్వోలతో కాకునూరు గ్రామ బ్రిడ్జి దగ్గర వెళ్లి పరిస్థితిని అప్పటికే కుందునది ప్రవాహంలో కొట్టుకు వస్తున్న వికలాంగులు రమణారెడ్డి చూసి సిబ్బందితో కుందునది వెంట సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం నంద్యాల తహసిల్దార్ కి సమాచారం అందజేసి చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్ తన సిబ్బందికి పలు సూచనలు ఇచ్చి నంద్యాల రాణి మహారాణి థియేటర్ దగ్గర ఏఎస్ఐఅక్బర్ ,సిబ్బంది శివలింగం వికలాంగుడు రమణారెడ్డి మృతదేహాన్ని గుర్తించి కుందూ నది నుండి వెలికితీశారు. అనంతరం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగ మృతి చెందిన రమణారెడ్డి నంద్యాలలో ఓ హొటల్లో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. కొద్దికాలం క్రితమే రమణారెడ్డికి రెండు కాళ్లు సచ్చుబడిపోయాయి. ప్రభుత్వం మంజూరు చేసే పింఛనుతో కాలం వెలదీస్తూ ఉన్నాడు. కొద్దికాలం క్రితమే ప్రభుత్వం వారు మూడు కాళ్ల రిక్షాను మంజూరు చేశారు. మృతి చెందిన వికలాంగుడు రమణారెడ్డి ఉంటున్న నివాసముంటున్న చోట తహసిల్దార్ పద్మావతి సిబ్బందితో వెళ్లి విచారణ జరిపించారు.

## ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ నివారణకు పటిష్ట చర్యలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** విద్యాసంస్థల వద్ద యాంటీ ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ నివారణకు డ్రోన్, శక్తి టీంల నిఘాతో పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఈవ్ టీజింగ్ బీట్ పోలీసులు, శక్తి టీం పోలీసులు తెలిపారు. బుధవారం నగర శివారులోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల, ఆర్ఎస్ రోడ్డులో ఉన్న కెవిఆర్ కళాశాల, మౌర్యన్ దగ్గర ఉన్న చైతన్య కళాశాల, రాజ్‌విహార్ దగ్గరున్న నారాయణ కళాశాలల సమీపంలో ఆకతాయిల ఆటకట్టించేందుకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాలతో శక్తీ టీం పోలీసులు నిఘాను పటిష్టం చేశారు. విద్యార్థుల్లో భద్రతాభావం పెరిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలల వద్ద ఈవ్‌టీజింగ్‌ను అరికట్టడం కోసం ప్రతిరోజు 36ఈవ్‌టీజింగ్ బీట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈవ్‌టీజింగ్ బీట్ పోలీసులు, శక్తి టీం పోలీసులు పాల్గొన్నారు.



డ్రోన్‌కెమెరాతో నిఘా ఉంచిన దృశ్యం

## పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా జడ్పీటీసీ ఎన్నికలు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా జడ్పిటిసి ఎన్నికలు జరిగాయని టీడీపీ మండల కన్వీనర్ పి.వీరనగౌడ,బిజేపీ మాజీ అధ్యక్షుడు ఏఈఎన్ ప్రసాద్ అన్నారు.బుధవారం స్థానిక రైస్ మిల్లులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.గత 30 ఏళ్ళ చరిత్రలో కడప జిల్లా పులివెందుల,ఒంటిమిట్టలో జరిగిన జడ్పిటిసి ఉప ఎన్నికలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు.వైసీపీ నాయకూలు జరిగిన ఎన్నికలో ప్రజాస్వామ్యం కూనీ అయిందని చెబుతున్నారని వారి మాటలను చూస్తుంటే దయ్యాలు వేదం వలిచినట్లు ఉంటుందని విమర్శించారు.గత వైసీపీ ప్రభుత్వ హయామంలో స్థానిక సంస్థల ఎన్నికలో దౌర్జనాలు,గుండాయిజం చేసి అధికారులను మభ్య పెట్టిన సంగతి ప్రజలు చూశారని అన్నారు.టీడీపీ ఇతర పార్టీల అభ్యర్థులను నామినేషన్లు కూడా వేయకుండా చేసిన సంగతి మరచిపోయారని గుర్తు చేశారు.ఇప్పుడు ప్రజాస్వామ్యంగా 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని ప్రజలు స్వచ్ఛాగా ఓటు హక్కును వినియోగించుకుంటే దాన్ని చూసి ఓర్వలేక ఆప్రజస్వామ్యకంగా ఎన్నికలు జరిగాయని ఆసత్యా ప్రచారలు చేస్తున్నారని అన్నారు.వైసీపీ నాయకులకు భయం పుట్టుకుందని వచ్చే ఎన్నికలో టీడీపీ సత్తా చూపిస్తుందని వైసీపీని చిత్తుగా ఓడిచిందడం ఖాయమన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో జరగబోయే ఎన్నికలో వైసీపీకి సరైనా బుద్ది చెబుతామన్నారు.వైయ్ నాట్ కుప్పం అంటు మాజీ మూఖ్యమంత్రి జగన్ అన్నారని వైయ్ నాట్ పులివెందుల వారు అన్నారు.కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పంపాపతి,ఎర్రిస్వామి,దిడ్డి వెంకటేశ్,జమాపురం బసవ,అబ్దుల్ సుభాన్,ముల్లా మోయిన్,తిక్కస్వామి,జంగాలి రామాంజిని ,పీరా,జనసేనా అశోక్,ఉలిగన్న,జంబప్ప,పుట్ట,సలీం పాల్గోన్నారు.



మాట్లాడుతున్న కూటమి నాయకులు

## నవోదయలో ప్రవేశానికి దరఖాస్తు గడువు పెంపు

**– ఆగస్టు 27కు పెంచినట్టు ప్రిన్సిపల్ ప్రకటన**



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిది :** బనవాసి నవోదయ కళాశాలలో 6వ తేది ప్రవేశం కోరకు దరఖాస్తుల గడుపును పెంచినట్టు కళావాల ప్రిన్సిపల్ పద్మావతి ఓ ప్రకటనలో వెల్లడించారు. బుదవారం వెలుబడిన ఈ ప్రకటనలో 2026- 27 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి ప్రవేశానికి నిన్నతో తీరిపోయిన గడువును మరో కొద్ది రోజులు పొడిగించడం జరిగి ందన్నారు. ప్రతి అభ్యర్థి దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారనే నమోదు చేసుకోవాలన్నారు. 3, 4 తరగతులు చదువులు ప్రభుత్వ, ప్ర భుత్వం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఉత్తీర్ణత పొంది ఉం డాలన్నారు. అదేవిదంగా 5వ తరగతి కూడా పై కనపరిచిన విదానంలో చదువుతూ ఉండాలన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ల నుండి మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు 2014 మే ఒకటవ తేదినుండి 2016 జూలై31 వ తేది మద్యన జన్మించిన వారు అయిఉండాలని సూచించారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు 2025 డిసెంబర్ 13 వతేదిన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## సంక్షేమ వసతి గృహ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** బిసి వెనుకబడిన సంక్షేమ వసతి గృహ అధికారుల సంఘం నూతన కార్యవర్గంను బుధవారం ఎన్నుకోవడం జరిగింది. బుధవారం నంద్యాల పట్టణం సా యిబాబా నగర్ బిసి కళాశాల వసతి గృహంలో ఉమ్మడి జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల జనరల్ సెక్రటరీ శ్రీనివాసులు, నంద్యాల జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం ట్రెజరర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల నూతన జిల్లా అధ్యక్షుడిగా మునిరాజు, జనరల్ సెక్రటరీగా షబ్బీర్ హుస్సేన్, ట్రెజరర్‌గా మేరీ సూర్యకుమారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారులు వెంకటపతి, సురేష్, వెంకన్న గౌడు, శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా బండలాగుడు పోటీలు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాల జాతర సందర్భంగా ఎద్దుల బండలాగుడు పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ ఎద్దుల పోటీలను సర్పంచ్ భీమయ్య, తెలుగుదేశం నాయకులు ఆశోక్‌రెడ్డి, టౌన్ ఇంచార్జి వరదరాజు, మంత్రాలయం సొసైటీ డైరెక్టర్ చట్నేపల్లి నాగేష్, ఎంపిటీసీ వెంకటేష్, చైర్మన్ నరసింహులు ప్రారంభించారు. ఎద్దుల బండలాగుడు పోటీల్లో మంత్రాలయంకు చెందిన తొమ్మిది జతల ఎద్దుల పోటీలో పాల్గొన్నాయి. మంత్రాలయంకు చెందిన వనికి రాముడు ఎద్దులు మొదటిస్థానంలో నిలిచాయి. రెండవ స్థానంలో ఈడిగ గోవిందు, మూడో స్థానంలో గువ్వల గోవిందు ఎద్దులు నిలిచాయి. మొదటిస్థానంలో గెలుపొందిన ఎద్దులకు రూ.15,116లు, రెండవ స్థానం గెలుపొందిన ఎద్దులకు 10,116లు మూడో స్థానం రూ.5,116లు బహుమతులు ఇచ్చారు. బహుమతులు ఇచ్చారు. బహుమతులన్ని టీడీపీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసింహాచారి, పవన్ కుమార్, శివ పేతురు, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న టీడీపీ నాయకులు

సూర్య www.suryaa.com



# చిరుధాన్యాల సాగు.. రైతన్న ఆసక్తి

- చిరు ధాన్యాలతో ఆరోగ్యం పదిలం
- పెట్టుబడులు తక్కువ... ఆదాయం ఎక్కువ
- పశువుల గ్రాసం కోసం కూడా చిరుధాన్యల పంటలు సాగు



గోనెగండ్లలో సాగు చేసిన సజ్జ పంట

సాగు చేసిన జొన్న పంట

సాగు చేసిన కొర్ర పంట

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఈ ఖరీఫ్ సీజన్లో ఎమ్మిగనూరు డివిజన్ పరిధి లోని గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు ప్రాంతాల రైతులు చిరుధాన్యాల సాగు చేయడం పట్ల మక్కువ చూపుతున్నారు. ఈ సీజన్లో నియోజకవర్గం పరిధిలో రైతులు ఆశించిన మేరనే సాగు చేస్తున్నారు. డివిజన్లో 1లక్ష 50వేల ఎకరాలు సాగు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 1లక్ష 20వేల ఎకరాలు సాగు అయింది. ఇందులో ఎక్కువగా పత్తి పంటను సాగు చేశారు. కొందరు రైతులు కొర్ర, సజ్జ, రాగులు, జొన్న పంటలను అంతర్ పంటలుగా సాగు చేస్తున్నారు. ఇటీవల చిరధాన్యాల వాడకం పెరిగింది. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్యులు ప్రకటలు చేస్తుండటంతో చిరుధాన్యల వాడకం మరింత పెరిగిది. పల్లెలు, పట్టణాలలో ఎక్కువ మంది చిరుధాన్యాలనే ఆహారంగా వాడుతుండటంతో వాటికి మంచి గిరాకీ పెరిగింది. వైద్యులు సైతం చిరుధాన్యాలను వ్యాధి గ్రస్థులు వాడాలని చెప్పడంతో ఈ పంటలకు మరింత డిమాండ్ పెరిగింది. పశువులు ఎక్కువగా ఉన్న రైతులు గ్రాసం కోసమైన తప్పని సరిగా చిరుధాన్యల పంటలనుసాగు చేస్తున్నారు.

**చిరుధాన్యాల సాగు :** ఈ ఖరీఫ్ సీజన్లో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు, మండలాల్లో రైతులు అంతర్ పంటలుగా చిరు ధాన్యాలను సాగుచేస్తున్నారు. కొర్ర పంటను నియోజకవర్గంలో 1000 ఎకరాలలో సజ్జ, కొర్ర, జొన్న, మినుములు, అంటుకొర్రలు రాగులు, తదితర పంటలను సాగు చేస్తున్నారు. వీటికి నీరు కట్టడం, మందులు చల్లటం కూడా తక్కువ కావడంతో రైతులు ఆసక్తి చూపుతున్నారు.

**పెట్టుబడి తక్కువ దిగుబడి ఎక్కువ:** చిరు ధాన్యాల సాగుకు పెట్టుబడి తక్కువ దిగుబడి ఎక్కువగా ఉంటుంది. ఈ పంటలను అంతర్ పంటలుగా సాగుచేస్తారు. ఈ పంటలు క్వింటం ధర రూ. 6వేల నుంచి రూ. 14వేల వరకు పలుకుతుంది. పశువులకు మేతకూడా వస్తుంది కావున ఈ మేతతో పాడి పశువుల రైతులకు గ్రాసం భారం తగ్గుతుంది. పాడి కూడా పెరుగుతుంది. కావున రైతులు. ప్రస్తుతం ఎక్కువగా ఈ పంటల సాగుకు ఇష్టపడుతున్నారు. గోనెగండ్ల మండలంలో గాజులదిన్నె, కులుమాల, పెద్దనేలటూరు, చిన్నమరివీడు, చిన్ననేలటూరు, తిప్పనూరు, వేమ గోడు, ఎర్రబాడు, హెచ్ కైరవాడి, నందవరం మండలంలో గురుజాల, ముగతి, నందవరం, మిట్టసోమాపురం, పూలచింత, సోమలగూడురు, నది కైరవాడి, ఎమ్మిగనూరు మండలంలోని 10 గ్రామాల్లో ఈ పంటలు అధికంగా సాగు చేస్తున్నారు.

**కొర్ర వర్షాధార పంట:** కొర్ర పంట కేవలం 100 రోజుల్లో పంట చేతికి అందుతోంది. ఎకరాకు 10,12 బస్తాలు దిగుబడి వస్తోంది. అన్ని పంటల్లా కొర్ర పంటకు నీటి అవస రం పెద్దగా ఉండదు, కేవలం వర్షం పై ఆధారపడి పంట పండించవచ్చునే ఉద్దేశ్యంతో పంటకు ఎటువంటి పిచికారి మందులు గానీ ఎరువులు అవసరం లేకున్నా గానీ భూ మిలోని సారాన్నిబట్టి మంచి దిగబడి సాధించే అవకాశం ఉందన్నారు.



**చిరుధాన్యాల సాగుపై రైతుల ఆసక్తి..మహుమ్మద్ ఖాద్రీ, ఏడీఏ, ఎమ్మిగనూరు :** గతంలో చిరుధాన్యాలు పంటల గురించి రైతులకు ఎంత చెప్పిన పట్టించుకునేవారు కాదు. అయి తే ఇటీవల రైతులు చిరుధాన్యాలసాగుపట్ట మక్కువ చూపుతున్నారు. అట్టుకొ ర్రకూడా సాగు చేస్తున్నారు. ఈ పంటలకు రోగాలు కూడా తక్కువగా ఉంటాయి. ఆరోగ్యరీత్య చిరుధాన్యాలు మంచి గిరాకీ ఉంది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అధికంగా అం తర్ పంటలుగా సాగు చేస్తున్నారు. ఈ పంటల్లో ఫైబర్ ఉన్నట్లు వైద్యులు తెలపడంతో చాల మంది ఆరోగ్యం కోసం ఈ ధాన్యాలను వాడుతున్నారు. చిరుధాన్యల పట్ల ప్రజలకు అవగాహన ఉంది. ముఖ్యంగా మధుమేహం ఉన్న వారు చిరుధాన్యల పట్ల ఎక్కువగా ఆసక్తి చూపుతారు. బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో చిరుధాన్యాల విలువలను జోడించే యంత్రాలు ఉన్నాయి. వాటికి ఉపయోగించి మార్కెట్ లో మంచి ధరను పొందవచ్చును.

## పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం : ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేస్తున్న ఎమ్మెల్యే

**కల్లూరు, మేజర్న్యూస్ :** సిఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఓ వరంలాంటిదని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. బుధవారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రూ. 1,51,434లను లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సిఎం సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను సంతాన రాఘవేంద్ర రూ.33వేలు, కనమడకల ఏళ్ల నాగమ్మ రూ.30,028లు, మిడుతూరు మోహన్ రెడ్డి(డెత్) రూ.45వేలు, పర్ల రామలక్ష్మమ్మ రూ.44,406లను లబ్దిదారులకు అందచేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఫిర్యాదుల వెల్లువ

### – జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘించిన దృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు. వారం రోజుల క్రితం జిల్లా ఎస్పీ ప్రారంభించిన నేను ట్రా ఫిక్ మిత్ర కర్నూలు పోలీస్ వాట్సప్ గవర్నెన్స్ సెల్ 7777877 722కు మంచి స్పందన వస్తుందని తెలి పారు. వివిధ ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై రాంగ్ పార్కింగ్, రాంగ్ రూట్, త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్లపై 19ఫిర్యాదులు వచ్చాయని ఎస్పీ తెలిపారు.

## ఎల్కెఆర్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా ఇంగ్లీష్ క్లబ్ కార్యక్రమం




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ లో మంగళవారం ఇంగ్లీష్ క్లబ్ కా ర్యక్రమంను ఘ నంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్ శైలేంద్ర కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మన తెలుగు భాష ఎంత ముఖ్యమో ఆంగ్లభాష కూడా అంతే ముఖ్యమని, మన జీవితంలో ముందుకు వెళ్లడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ కోటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంగ్ల భాష నేర్చుకోవడం వలన కలిగే ప్రయోజనాలు, వివిధ భాషలను నేర్చుకోవడం వలన మన నిజ జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. భవిష్యత్తులో ఇంటర్వ్యూలలో, ఉద్యోగరీత్యా, విదేశాలకు వెళ్లడానికి, అదేవిధంగా చదువులో రాణించడానికి, పాఠశాల కార్యక్రమాలలో పాల్గొనడానికి మరియు కాంపిటీషన్లో పాల్గొనడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఇంగ్లీష్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బ్యాడ్జెస్ మరియు ఇంగ్లీష్ క్లబ్ మెంబర్ బ్యాడ్జెస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, కోఆర్డినేటర్స్, ఏవో,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్కు చైర్మెన్ నియామకం పట్ల హర్షం



బుచ్చి రామప్రసాద్కు శుభాకాంక్షలు తెలుపుతున్న వెంకటరామరాజు

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** బ్రాహ్మణ కార్పొరేష న్కు చైర్మన్ నియామకం పట్ల ఏపి బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య మాజీ అధ్యక్షులు యన్ వెంకటరామరాజు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా ఆ యన మాట్లాడుతూ బుచ్చి రామ ప్రసాద్ను చైర్మన్గా నియమించినందుకు సిఎం చంద్రబాబునా యుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. త్వర లో కార్పొరేషన్కు నిధులు కేటాయించి 2014–19 మద్యలో అమలు చేసిన అన్ని పథ కాలను పునరుద్ధరించి పేద, మద్య తరగతి బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకోవాలని సిఎం చంద్రబాబును కోరారు. ఈ సందర్భంగా ఆయన కార్పొరేషన్ చైర్మన్గా నియమితులైన బుచ్చి రామప్రసాద్కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతి ఇంటిపై జెండా ఎగురవేద్దాం

- కర్నూలు ఎంపి, జెసి
- సెట్కూరు శాఖ ఆద్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతిఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కర్నూలు ఎంపి నాగరాజు, జెసి డాక్టర్ నవ్యలు పిలుపునిచ్చారు. బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సెట్కూరు శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ జాతీయ భావాన్ని పెంపొందించే విధంగా ప్రతిఒక్కరు తమ ఇంటిపై తివర్ణ పతాకాన్ని ఎగురవే యాలని సూచించారు. అనంతరం జెసి మాట్లాడుతూ ప్రతి పౌరుడు స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకుంటూ దేశ ఐక్యతను పెంపొం దించేలా తమ నివాస ప్రాంతాలలో జాతీయ జెండాను ఆవిష్కరించాలని కోరారు. కలెక్టరేట్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ రాజ్‌విహార్ మీదుగా కిడ్స్ వరల్డ్ నుంచి కొండారెడ్డి బురుజు వద్దకు చేరుకుని ముగిసింది. ఈ కార్యక్రమంలో కెఎంసి కమీషనర్ విశ్వనాథ్, సె ట్కూరు సిఈఓ డా. వేణుగోపాల్, డిఈఓ శామ్యూల్ పా ల్, జడ్‌పి సిఈఓ నాసరరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.




బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న కర్నూలు ఎంపి నాగరాజు, జెసి డాక్టర్ నవ్య

## నందికుంటలో అప్రమత్తమైన అధికారులు

**– స్పందించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని నందికుంట గ్రామంలో గత రెండు రోజుల నుంచి విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల వర్షపు నీరు రహదారిపై అలాగే నిలిచిపోయింది. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సమాచారం తెలుసు కున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య స్థానిక అధికారులను అప్రమత్తం చేశారు. వెంటనే పారిశుద్ధ్య పనులను చేపటా లని అధికారులను ఆదేశించారు. దీంతో అప్రమ త్తమైన ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అల్లం బాషా, ఈఓఆర్‌డి సుబ్బారావు, పంచాయతీరాజ్ ఏఈ మద్దిలేటిలు గ్రామ నాయకుడు జహరుల్లా ఆధ్వర్యంలో బుధవారం పారిశుద్ధ్య పనులు చేప ట్టారు. కుంటలో, కాలువల్లో గుర్రపు డెక్క పేరుకుపోవడంతో నీరు వెళ్లకుండా అలాగే నిలిచిపోయింది. గుర్రపు డెక్కను తొలగించారు. మురుగు కాలువలను శుభ్రం చేశారు. దీంతో నిల్చిపోయిన నీరు బయటికి వెళ్లిపోతుంది. ఈ సమ స్య పైన ఎమ్మెల్యే గిత్త జయసూర్య స్పందించడంతో గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి కడ ప జిల్లా దువ్వూరు వాస్తవ్యులు మురళీ క్రిష్ణ వారి ధర్మపత్ని నిర్మళ కుమారుడు చల్లా కార్తిక్ రాజ్ వారి ధర్మపత్ని లిఖిత వారి కుటుంబ సభ్యులు రూ. 25001 ల చందాను ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గ్రామ పంచాయతీల పురోగాభివృద్ధిపై ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

**– ఎంపీడీవో గోపీకృష్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్**

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** గ్రామ పంచాయతీల పురోగాభివృద్ధి పరివర్తన వ్యాప్తిపై గ్రామాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచ్‌లు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవో గోపీకృష్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశం భవనంలో పంచాయతీ పురోగతి సూచిక వర్షన్ 1.0 నుంచి పీఏఐ వర్షన్ 2.0 పరివర్తన వ్యాప్తిపై ఒక్క రోజు శిక్షణ, వర్క్ షాప్ కార్యక్రమం ఎంపీడీవో గోపీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపీకృష్ణ మాట్లాడుతూ పీఏ ఐ 2.0 ద్వారా గ్రామాలు, పంచాయతీలలో సుస్థిర అభివృద్ధి సాధించాలంటే ఏ విధంగా ప్రణాళికలను ఏర్పాటు చేసుకో వాలి, అలాగే ఆర్‌జీఎస్‌ఏ వార్షిక యాక్షన్ ప్లాన్ 2025 –2026 పై గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు శిక్షణ, వర్క్ షాపుల్లో ఎంపీడీవో గోపీకృష్ణ వివరించారు. అనంతరం 2.0 పీఏఐ ఒక్కరోజు వర్క్‌షాపు, శిక్షణలలో భాగంగా ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన కార్య దర్శులు, మండల అధికారులు వారి శాఖల ద్వారా ఏవిధంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని, గ్రామాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అనే విషయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సువర్ణమ్మ, ఈవోఆర్డీ పద్మావతమ్మ, మండల అధికారులు నాగేంద్రబాబు, బషీర్ అహమ్మద్, రేష్మ, ఎస్సీ హాస్టల్ వార్డెన్ ఉమాదేవి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– తహశీల్దార్ విజయశ్రీ**



**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** గత ఐదు రోజుల నుంచి ఎడతెరపి లేకుం డా భారీ వర్షాలు కురుస్తున్నా యని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిరివెళ్ల తహశీల్దార్ విజయశ్రీ ప్రజలకు తెలిపారు. నంద్యాల జిల్లాకు 14వ తేదీ ఆరెంజ్ అలర్ట్‌ను వాతావరణ శాఖ ప్రకటించిందన్నారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా గ్రామ రెవెన్యూ అధికారులు, విఆర్‌ఓలు, తళారులు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. మండల పరిధిలోని కాదరబాదర, శిరివెళ్ల, చెన్నూరు, ఇసుకపల్లె, మహాదేవాపురం, తదితర గ్రామాల్లో ఉన్న వక్కిలేరు వాగు వద్దకు ప్రజలు వెళ్లకుండా చూడాలని తెలిపారు. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్న సంధ్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి

**– సి.ఈ.ఓ సైపుల్లా బేగ్**

**దొర్నిపాడుమేజర్,న్యూస్ :** మండల పరిధిలోని కొండాపురం గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘం నందు సమాచార హక్కు చట్టంపై రైతులకు సిఈ.ఓ సైపుల్లా బేగ్ ఆధ్వర్యంలో అవ గాహన సదస్సు నిర్వహించారు. సి.ఈ.ఓ సైపు ల్లాబేగ్, నీటి సంఘం ఛైర్మెన్ నాగలింగేశ్వర రె డ్డి, సొసైటీ సిబ్బంది ఆనంద రెడ్డి, జమాల్, రైతు లు పాల్గొన్నారు.

## బి.సి సంక్షేమ వసతి గృహ అధ్యక్షుడిగా డి. మునిరాజు ఏకగ్రీవ ఎన్నిక



**సంజామలమేజర్,న్యూస్:** బి.సి సంక్షే మ వసతి గృహ అద్యక్షుడిగా డి.ముని రాజును ఏకగీవ్రంగా ఎన్నుకున్నట్లు వేణుగోపాల్ తెలిపారు. బుధవారము నంద్యాల జిల్లా సాయిబాబా నగర్ బి.సి కళాశాల వసతి గృహంలో ట్రెజరర్ వే ణుగోపాల్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారులు జనరల్ సెక్రెటరీ పి. శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.సి సంక్షేమ వసతి గృహ అధికారుల సంఘానికి నంద్యాల జిల్లా అధ్యక్షునిగా డి. మునిరాజు, జనరల్ సెక్రెటరీగా షబ్బీర్ హుసేన్, ట్రెజరర్‌గా శ్రీ మేరీ సూర్య కుమారిని ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘం వెనుకబడిన వసతి గృహ అధికారులు వెంకటపతి, సురేష్, వెంకన్న గౌడ్, శ్రీనివాస నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పొలం తగాదాపై కేసు నమోదు



మాట్లాడుతున్న ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి

**మహానంది, మేజర్ న్యూస్ :** మహానంది మండలంలోని బు క్కాపురం గ్రామ పొలి మేరలో జరిగిన పొల ం తగాదాపై కేసు నమోదు చేసినట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నంద్యాలకు చెందిన ముంతాజ్ బేగం అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. బుక్కాపురం పొలిమేరలోని 380/1ఏ నందు ఆమె తండ్రి ఎక్స్ ఆర్మీలో పని చేసి రిటైర్డ్ అవ్వగా ఆయనకు పొలం ఇచ్చారని, ఆ పొలంలో 2 ఎకరాల భూమిని ఆమెకు ఇవ్వగా దానిని అబ్బీపురం గ్రామానికి చెందిన శరబారెడ్డి అనే వ్యక్తి ఆక్రమించుకున్నారని ఆమె కోర్టును ఆశ్రయించిందని అన్నారు. కోర్టు ఆమెకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని ఎస్ఐ తెలిపారు. కోర్టు తీర్పు ఇచ్చినా శరబారెడ్డి వారిని పొలంలోకి వెళ్ళనివ్వకుండా అడ్డుకొని ఆ పొలాన్ని ఆయనే సాగు చేసుకుంటున్నట్లు ఫిర్యాది పేర్కొందని అన్నారు. శరబారెడ్డి బెదిరింపులకు పాల్పడ్డారని ఆమె ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు.

## పంట నమోదు తప్పనిసరి – ఎ.ఓ ప్రమీళ



రైతులతో మాట్లాడుతున్న ఎ.ఒ ప్రమీళ

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** రైతులు సాగు చేసిన పంటలను తప్పనిసరిగా పంట నమోదు చేసుకో వాలని మండల వ్యవసాయ అధికారిని వి. ప్రమీళ రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధి లోని క్రిష్టిపాడు, డబ్ల్యు గోవిందిన్నె గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ అద్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని పంట నమోదు చేయించుకోవడం వలన ప్రకృతి వైపరిత్యం వల్ల పంట నష్టం జరిగితే నష్టపరిహారం పొందవచ్చని అలాగే మద్దతు ధరలకు పంటలు విక్రయించవచ్చని ఆమె తెలిపారు. ఎరువులు మరియు పురుగు మందుల వాడకం మోతాదుకు మించి వాడకూడదని నానో యూరియా మరియు నానో డి.ఎ.పి వాడకంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సుబ్బరాయుడు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయాలి

**– డిసెంబర్ నాటికి ఇళ్లు పూర్తి చేయాలి**



**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** హౌసింగ్ పథకం ద్వారా జిల్లాకు మంజూరైన ఇళ్ళ నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణి యా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని తమ చాంబర్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మించాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఇళ్ళ నిర్మాణాలు మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి పురోగతి కనిపించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పేదల ఇళ్ళ నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకుని పనిచేయాలన్నారు. నంద్యాల జిల్లాకు మొత్తం 59,239 ఇళ్లు మంజూరు కాగా అందులో 31,682 ఇళ్లు పూర్తయ్యాయని మిగిలినవి వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. ఐహెచ్‌హెచ్‌ఎల్ టాయిలెట్స్ జిల్లాకు 23,707 మంజూరయ్యాయని ఇందులో 11,661 టాయిలెట్స్ పూర్తయ్యాయి. పీఎం జన్మాన్, ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహాఅభియాన్ పథకం కింద జిల్లాలో చెంచులకు 526 ఇళ్లు మంజూరయ్యాయని ఇందులో 221 ఇళ్లు పూర్తయ్యాయని మిగిలినవి వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# ప్రతి ఇంటి మీద జాతీయ జెండాలను ఎగురవేయాలి - డి.ఎస్.పి.కె ప్రమోద్



విద్యార్థులు ర్యాలీగా వెళ్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ప్రజలందరూ ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలవాలని డి.ఎస్.పి.కె ప్రమోద్ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆగస్టు 15వ తేదీ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు 13, 14, 15 తేదీలలో ప్రతి ఇంట యందు జాతీయ జెండా ఎగురవేయాలని హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంట జాతీయ జెండా కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం ఆళ్లగడ్డ అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ డి.ఎస్.పి.కె ప్రమోద్, ఆళ్లగడ్డ టౌన్ సిఐ ఎం యుగంధర్ లు హాజరయ్యారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధి పడకండ్ల లోని కెపిజి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొని ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద జాతీయ జెండా రూపకర్త తెలుగు తేజం పింగళి వెంకయ్య కు పూలమాల అర్పించి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ ఘనమైన నివాళి అర్పించారు. అనంతరం మానవహారం గా ఏర్పడి ర్యాలీగా జాతీయ జెండాలతో హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంట జాతీయ జెండా ఎగురవేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.ఎస్.పి ప్రమోద్ మాట్లాడుతూ ఈ నెల 13, 14, 15 ఆళ్లగడ్డ నియోజకవర్గం అంతా ప్రతి ఇంటిపై మీద జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కులం, మతం, ప్రాంతం, పురుషులు, స్త్రీలు అన్న భేదము లేకుండా ఒకే జాతి ఐక్యతకు దేశానికి ఏకం చేసేది ఒకే ఒక జాతీయ జెండా అని ఈ జెండా రూపకర్త మన తెలుగువాడైన పింగళి వెంకయ్య ను స్మరించుకొని గర్వపడాలన్నారు.

# మండలసుస్థిర అభివృద్ధికి పాటుపడుదాం



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమరి మండలం సుస్థిర అభివృద్ధికి ప్రతి వక్కరు పాటు పడదామని మండలప్రజా పరిషత్ అధికారి రాజేంద్రప్రసాద్ కోరారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల అభివృద్ధి అధికారి,రాజేంద్ర ప్రసాద్, డిప్యూటీ. ఎంపీడీఓ తాహెర్ హుస్సేన్ ఆధ్వర్యంలో పంచాయతీ పురోగతి సూచిక(2.0)పై ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ను నిర్దేశించి వీడియో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి 2,2015 నుండి 2030 అన్ని విధాల అభివృద్ధి చెందాలని అందుకు ప్రభుత్వం తొమ్మిది లక్షలతో కూడిన 17 అంశాలను సూచించిందన్నారు ఈ 17 అంశాలు పూర్తి చేయాలంటే 174 ప్రశ్నావళి అన్ని డిపార్ట్మెంట్లకు సంబంధించినవిగా ఉన్నాయన్నారు. ఈ ప్రశ్న వలలోని 17 అంశాలను ప్రతి గ్రామంలో నుండి ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్ పొందుపరచాలని సూచించారు. ఈ అంశాలన్నీ నెరవేర్చుతే ఆయా డిపార్ట్మెంట్ పరిధిలో స్వర్ణ పంచాయతీకి ఎంపిక కావడం ఎంపికైన పంచాయతీకి మన జిల్లా కలెక్టర్ రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరుగుతుందన్నారు. కావున సుస్థిరాభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయి కలిపి అభివృద్ధి చెందుతున్న మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ శిక్షణలో డిప్యూటీ ఎండిఓ తాహిర్ హుస్సేన్ తదితరులు మాట్లాడారు. గ్రామ సర్పంచ్లు ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో రాణించాలి – బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె కరాటే క్రీడాకారులు జాతీయస్థాయి పోటీల్లో రాణించాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి సూచించారు. ఇటీవల తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో బనగానపల్లె జెన్స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమికి చెందిన కరాటే క్రీడాకారులు పాల్గొని సత్తా చాటారు. 10మంది కరాటే క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జాతీయస్థాయికి ఎంపికైన కరాటే క్రీడాకారులు ఎన్. నిహార, డి. శ్రీదిత్య, శ్రీ దివ్య, ఎ. నాగసాత్విక్, నవదీప్ యాదవ్, ఆర్. బాలాజి, కె. సాయిచరన్, ఎం. అనిల్ కుమార్, ఎం. చైతన్య రెడ్డి, ఎస్. తమీమ్ రాజాలను మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి ఘనంగా సత్కరించారు. విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరమన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణతోపాటు శరీర ధృఢత్వం మానసికంగా ఉల్లాసం లభిస్తుందన్నారు. భవిష్యత్తులో జరిగే పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచి బనగానపల్లెకు పేరు ప్రతిష్టను తీసుకురావాలని కోరారు. క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని క్రీడాకారులకు ప్రభుత్వం 3శాతం రిజర్వేషన్లను స్పోర్ట్స్ కోటా ద్వార అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెన్స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమి కోచ్లో డి. కళ్యాన్బాబు, సూర్యవంశి



క్రీడాకారులకు మెడల్స్ అందజేస్తున్న బి.సి రాజారెడ్డి

మాస్టర్లను బి.సి రాజారెడ్డి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ అనుబంధంగా పని చేస్తున్నందుకు రాష్ట్ర అద్యక్షుడు డాక్టర్ పోలా ప్రతాప్ కుమార్కు క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎడతెరిపిలేని వర్షాలు

**– ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూ – నీట మునిగిన పంట పొలాలు**

**కోవెలకుంట్ల, మేజర్న్యూస్ :** గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాన్ని జలమయం కాగా కుందూ ఉధృతంగా ప్రవహిస్తోంది. మండలంలోని గుండ్లదుర్తి వద్ద కుందూ బ్రిడ్జిపై మోకాలిలోతు నీళ్ళు ప్రవహిస్తుండటంతో ఈ రూట్లో వెళ్ళే పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. కుందూ తీరం వెంబడి పంట పొలాలు పూర్తిగా నీటమునగాయి. మండలం లోని లింగాల, వల్లంపాడు, పెద్దకొప్పెర్ల, కలుగోట్ల, జ్వలదరాశి, పొట్టిపాడు, గుండ్లదుర్తి గ్రామాలలో వివిధ పంటలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ముఖ్యంగా కుందూనది వెంబడి అధిక శాతం రైతులు వరి పంటను ఎక్కువగా సాగు చేస్తారు. కుందూకు ఉధృతంగా నీరు రావడంతో వరద నీరు పంట పొలాలను ముంచెత్తింది. ఆయా గ్రామాలలో వరి పంటలో బురదనీరు ఎక్కువగా చేరడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలోనే వరి నాట్లు వేయడం జరిగిందని, అంతలోనే వరద రావడం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.



నీట మునిగిన పంట పొలాలు

## యాంటీ ర్యాగింగ్ వారోత్సవాలు

**:– కెఎంసి ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ**

**కర్నూలు వైద్యం, మేజర్న్యూస్ :** దేశ వ్యాప్తంగా అన్ని మెడికల్ కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్పై వారం రోజులు యాంటీ ర్యాగింగ్ వారోత్సవాలు నిర్వహించాలని జూమ్ మీటింగ్ ద్వారా యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ ఎన్ఎంసిలు ఆదేశించినట్లు కెఎంసి కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుండి 18వరకు యాంటీ ర్యాగింగ్ వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ర్యాగింగ్ వల్ల కలిగే నష్టాలను మెడికల్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. జూమ్ మీటింగ్లో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరిచరణ్, డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ రేణుకా దేవి, డా. సింధియా శుభప్రద, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు, విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, అసోసియేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పిజి, యుజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తిప్పనూరులో వర్షంకు కూలిన మట్టిమిద్దె





**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తిప్పనూరు గ్రామంలో బుధవారం తెల్లవారు జామున పింజరి ఖాజాబీ చెందిన మట్టిమిద్దె కూలిపోయింది. ఈ సంఘటనలో ఎవ్వరికి ప్రమాదం జరగలేదు. రా త్రి పింజర ఖాజాబి తనతో పాటు తమ ముగ్గురు పిల్లలు కలసి రాత్రి మరో గదిలో పడుకున్నారు. అయితే గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మట్టి మిద్దె పూర్తి గా నానిపోయి కూలిపోయింది. ఇంట్లోని సామాన్లు, బియ్యం, ఇతరత్ర సామాగ్రి మొత్తం మట్టిలో కూరుకుపోయాయి. అలాగే తెల్లవారుజామున కురిసిన వర్షంకు ఇంట్లోని వస్తువులు అంతా తడిసిపోయాయి. ఆ కుటుంబంకు ప్రస్తుతం నిలువ నీడ కూడా లేదు కావున ప్రభుత్వం పింజరి ఖాజాబి కి నూతన గృహంకు మంజూరు చేయాలని గ్రామస లు కోరుతున్నారు.

## పంచాయితీ పురోగాభివృద్ధికి, ప్రజా ప్రతినిధులు సహకరించాలి.. జడ్పిటిసి




**తుగ్గలి, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయితీల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పూర్తిగా సహకరించాలని తుగ్గలి ఎంపిటిసి పులికొండ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలి మండల పరిషత్ యాలయంలో పంచాయతీ పురోగతి పై ప్రజా ప్రతినిధులకు మండల స్థాయి అధికారులకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ మహబూబ్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల పురోగతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. అందుకు మండలంలోని ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పూర్తిగా సహకారం అందించాలని ఆయన కోరారు. గ్రామాల పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన ఎస్ డి ఆర్ ఆకాంక్ష విద్యార్థి



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఎస్ డి ఆర్ ఆకాంక్ష కళాశాల విద్యార్థి భువన్ తేజ ప్రతిష్టాత్మకమైన మంగళగిరి ఎయిమ్స్ కళాశాల లో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. మంగళగిరి ఎయిమ్స్ కళాశాలలో అత్యుత్తమ వైద్య విద్య సీటును భువన్ తేజ సాధించడం తమ కళాశాలకు ఎంతో గర్వకారణమని కళాశాల చైర్మన్ శనివారపు కొండారెడ్డి అన్నారు. భువన్ తేజ ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు మరింత ముందుకు సాగాలని సూచించారు. పట్టుదలతో చదివి మంచి ఉత్తీర్ణత సాధించి ఉత్తమ డాక్టర్ గా రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

## ముచ్చిగేరి గ్రామం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వర్షపునీరు

**సల్లమ్మవంక వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** గత రెండు మూడు రోజులు నుండి ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలు వల్ల కర్నూలు జిల్లా. పెద్దకడు బూరు మండల పరిధిలోని ముచ్చిగేరి గ్రామానికి సమీపంలో సల్లమ్మవంక వాగు కు ఉధృతంగా వర్షపు నీరు ప్రవాహం వల్ల ముచ్చిగేరి గ్రామ ప్రజలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో గ్రామస్తులు పెద్దతుంభళం. వయా అదోని వంటి పట్టణాలకు వెళ్ళలేక అనేక ఇబ్బందులకు గురవుతు న్నామని గ్రామ సర్పంచ్ హనుమంతు గురువారం విలేకరులకు తెలిపారు. అలాగే తమ గ్రామానికి సమీపంలో ఉన్న సల్లమ్మవంక వాగు పై బ్రిడ్జి నిర్మిస్తే వాహనాల రాకపోకలకు సజావుగా ప్రయాణం సాగుతుందని లేనిపక్షంలో తమ గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు నౌలకల్ ముచ్చిగేరి గ్రామాల మద్యగల సల్లమ్మవంక వాగు పైబ్రిడ్జి నిర్మించాలని గ్రామ స్తులు మంత్రాలయం నియోజకవర్గంఎమ్మెల్యే. వై. బాలనాగిరెడ్డిని అలాగే జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు టీడీపీ జిల్లా నాయకులను కోరారు.

## మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలి

**పాణ్యం, మేజర్న్యూస్ :** మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని ఉమెన్ ఇన్డేటా సైన్స్ గూగుల్ డెవలపర్ నిపుణురాలు, చీఫ్ డేటా సైంటిస్ట్ ఉషా రెంగ రాజు పేర్కొన్నారు. బుధవారం ఆర్జిఎం కళాశాలలో సిఎస్ఈ (డేటా సైన్స్) విభాగం ఆధ్వర్యంలో ఉమెన్స్ ఇన్ డేటా సైన్స్ సదస్సు ప్రారంభించారు. ఈ సదస్సులో గూగుల్ డెవలపర్ గ్రూప్ మేనేజర్ రాధిక పాల్గొన్నారు. దేశంలో 4వ చాప్టర్గా గుర్తింపు పొందిన విడ్స్ క్యాంపస్ అంబాసిడర్ ఆర్జిఎం కళాశాల విద్యార్థిని శైలజ చెర్లోపల్లి ఆధ్వర్యంలో సదస్సు ప్రారంభించారు. ఈ సదస్సులో వక్తలు మాట్లాడుతూ మహిళల సమస్యలు డేటా సైన్స్ ద్వారా ప్రత్యక్షంగా పరిష్కరించగలుగుతామన్న విషయం ఈ కార్యక్రమాల ద్వారా వెల్లడైందన్నారు. మహిళల ప్రాతినిధ్యంలో పెద్ద లోటు ఉందన్నారు. మహిళలకు సురక్షితమైన వాతావరణం, రక్షణ కల్పించాల్సి ఉందన్నారు. మహిళలు కొత్త టూల్స్ అన్వేషించేందుకు , పరిశోధనలు పంచుకునేందుకు, వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడానికి మద్దతు, ప్రోత్సాహం కల్పించడానికి సమూహాన్ని సృష్టిస్తున్నట్లు తెలిపారు.

సూర్య
www.suryaa.com



# దేవనూరులోపొలంబడి పిలుస్తోంది

**-సాగు అంశాలపై రైతులకు అవగాహన. ఏ ఓ**




కార్యక్రమంలో ఏఓ పీరునాయక్

**మిడుతూరు,మేజర్ న్యూస్ :** సేద్యంలో అవలంభించాల్సిన మేలైన పద్ధతు లతో పాటు పంటలకు సోకే వివిధ రకాల చీడ, పీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమమే పొలంబడి. అని ఏవో పీరునాయక్ అన్నారుఈ కార్యక్రమాన్ని దేవనూరు చింతలపల్లి గ్రామాలలో పొలంబడి కార్యక్రమాన్ని బుధవారం రైతు లఆధ్వర్యంలో నిర్వహించారు.ఇప్పటి వరకు ప్రధాన పంటల మొక్కజొన్న, పత్తి పంటలు సస్యరక్షణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు రైతులకు సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతాంగానికి మరింత ఉపయుక్తంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ఈ ఏడాది చిరుధాన్యాలు సాగుకూ దృష్టి సారించాలనిపొలంబడి లో సూచించారు. గతేడాది పొలంబడులు నిర్వహించిన క్షేత్రాల్లో దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారి పీరు నాయక్ అన్నారు. దిగుబడి అయిన పంటలను ఎలా మార్కెటింగ్ చేసుకోవాలనే విధానంతో పాటు వ్యవసాయానుబంధ ఫలాలు ఎలా పొందాలో కూడా పొలంబడి కార్యక్రమంలో రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరాలి



మెయిన్ స్కూల్ లో హర్ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఆగస్టు 15 వ తేదినా ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరాలని ఇన్చార్జి ఎంపీడీవో అనంతశయన,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బతకన్న కోరారు. మండల కేంద్రమైన గోనెగండ్లలోని మెయిన్ స్కూల్ నందు బుధవారం హర్ఘర్తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా విద్యార్థులు నిర్వహించారు. జాతీయ జెండాను పట్టకొని పాఠశాల ఆవరణంలో తిరిగారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవం గొప్పతనంను పోరాట యోధుల గాథలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మెన్ గా బుచ్చి రాంప్రసాద్ నియామకం

**-హర్షం వ్యక్తం చేసిన బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల -జిల్లా అధ్యక్షులు కె.పి.వి.సుబ్బారావు**



మాట్లాడుతున్న కెపివి. సుబ్బారావు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** బ్రాహ్మణ కార్పొరేషన్ ను పునరుద్ధరించి బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ ను కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం పట్ల బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి.వి.సుబ్బారావు బుధవారం ఒక పత్రికా ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ చైర్మన్ నియామకం చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృత్ఞతలు తెలిపారు. 2015బి2019 మధ్య కాలంలో కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణులకు జరిగిన మేలు బ్రాహ్మణ కుటుంబాలు మరువలేదని అంతే ఆశతో కార్పొరేషన్ పునరుద్ధరణ కోసం ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కార్పొరేషన్ చైర్మన్ నియామకం జరగటంతో బాడీ ఏర్పాటుకు త్వరిత గతిన పూర్తిచేసి బ్రాహ్మణులకు మేలు జరిగే లాగా చర్యలు తీసుకోవాలని ఆయనకోరారు.

# మెరుగైన పారిశుద్యానికి వార్డు స్థాయి ప్రణాళికలు



మాట్లాడుతున్న కమీషనర్ విశ్వనాథ్

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** నగరంలో మెరుగైన పారిశుద్ధ్య పనుల నిర్వహణకు వార్డు స్థాయిలో ప్రణాళికలు రూపొందించుకుని, సంబంధిత అధికారులు సమన్వయంతో అమలు చేయాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ ఆదేశించారు. బుధవారం పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షన్ రాష్ట్ర నోడల్ అధికారి ఉదయ్ సింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ 100శాతం ఇంటింటికి చెత్త సేకరణ, పకడ్బందీగా పూడిక తీత పనులు, ప్లాస్టిక్ వాడకం నిషేదం, చెత్త కుప్పల తొలగింపు కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చండి

**బనగానపల్లెరూరల్మేజర్,న్యూస్:** బుధవారంనాడు బనగానపల్లె ఆర్టీసీ డిపో నందు ఎన్.ఎం.యు.ఎ రాష్ట్ర కమిటీ రెండు రోజుల గేటు దర్నా పిలుపు మేరకు ఆర్టీసీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో సెక్రెటరీ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ప్రయోషన్లను ఇవ్వాలని పి.ఆర్.సి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని పెండింగ్లో ఉన్న నాలుగు డి.ఎలను ఇవ్వాలని అవుట్సోర్సింగ్ డ్రైవర్లను సంస్థ పరంగా వేతనాలు ఇవ్వాలని కోరారు. జోరున వర్షం కురుస్తున్నా ఆర్టీసీ కార్మికులు ధర్నా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మెంబర్ ఎస్.ఎస్.వలి, ఎల్లయ్య, జంబులయ్య, గ్యారేజి సెక్రెటరీ దేవేందర్ రెడ్డి, గఫార్, ప్రహల్లాద, ఓబులేసు, రఫి, నాయక్, తిరుపాలు తదితర ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# గురురాజా లో అట్టహాసంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ద్వాపర యుగానికి యుగపురుషుడు శ్రీకృష్ణ పరమాత్ముని జన్మదినాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ లో గల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లుగా స్కూల్ డైరెక్టర్ పి .షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కిండర్ గార్డెన్ చిన్నారుల బాలకృష్ణుని వేషధారణలు గోపికల ప్రదర్శనలు, వెన్నను ఆరగించే దృశ్యాలు, ఉట్టి కొట్టే సన్నివేశాలు, గోపికలతో బాలకృష్ణుని నృత్య ప్రదర్శనలు అబ్బురపరిచాయి. పురోహితుల సమక్షంలో శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలను సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.శ్రీకృష్ణ భగవానుని స్తుతిస్తూ విద్యార్థుల శ్లోకాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఆయురారోగ్యాలతో చక్కని విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని దేవదేవుని స్తుతిస్తూ పురోహితులు ఆశీర్వదించారు.సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు బృందావనం ఉట్టిపడే విధంగా అలరించాయి. సందర్భంగా డైరెక్టర్ పి .షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ వాళ్ళ దశలో పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాలు పెద్దలపట్ల గౌరవభావన ఏ విధంగా ఉండాలో తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని విద్యార్థులకు తెలుపుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

# మండలంలో యూరియా కొరతతో రైతుల ఇబ్బందులు

**పాములపాడు,మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో యూరియాకొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరి, మొక్కజొన్న వంటి పంటలకు అవసరమైన యూరియా ఎరువు సమయానికి అందకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సహకార సంఘాలు,ఆర్బికెల వద్ద ఎరువుల దుకాణాల వద్దకు రైతులు క్యూలు కడుతున్న సరిపడా లేకపోవడంతో పాములపాడు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి రైతులు తెలంగాణలోని దగ్గర మండమైన అల్లంపూరు,సైతం వెళ్లి తెచ్చుకుంటున్నామని రైతులు వాపోతున్నారు,మరి కొంద రైతులు డోన్,వెల్దుర్తి, కోడుమూరు ప్రాంతాలకు వెళ్లి బంధువుల ద్వారా తెచ్చుకుంటున్నట్లు రైతులు చెబుతున్నారు, అలా వెళ్లలేక మండలంలోని కొందరు రైతులు స్థానిక డీలర్ల దగ్గర అధిక ధరలు పెట్టి కొనుగోలు చేస్తున్నట్టు తెలిసింది. రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని కొందరు డీలర్లు బ్లాక్ లో యూరియాను 450 నుండి 500 దాకా విక్రయిస్తున్నారని రైతుల ద్వారా తెలుస్తుంది.ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్ రెడ్డిని వివరణ కోరగా అన్ని మండలాల్లో కొరత ఉన్నట్లు మన మండలంలో కూడా యూరియా కొరత ఉందని,మండలంలో 6000 హెక్టార్ల మొక్కజొన్న పంట వేయగా మన మండలానికి యూరియా 613 టన్నులు మాత్రమే వచ్చిందని వాటిని రైతు సేవా కేంద్రాల ద్వారా మద్దూరు సొసైటీ ద్వారా రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. మండలంలో ఏ డీలర్ అయినా యూరియాను బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్మినట్టు రైతులు తమ దృష్టికి తీసుకువచ్చిన లేక అమ్మినట్టు బిల్లులు చూయించిన ఆ డీలర్ల పై తక్షణమే చర్య తీసుకుంటామని ఆయన వివరణ ఇచ్చారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**-కేడిసిసి బ్యాంకు చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి**



పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో బుధవారం టీడీపీ మండల కన్వినర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారీగా వందల ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు.ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరితో పాటుమండలానికి చేరుకున్న కేడిసిసి బ్యాంకు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డికి మండల టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం వందల కొద్దీ ట్రాక్టర్ల నడుమ ఎమ్మెల్యే తో కలసి నాయకులను ఎక్కించుకొని కస్తూరిభా పాఠశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు విష్ణువర్ధన్ రెడ్డి వేల సంఖ్యలో అభిమానులు సమక్షంలో స్వయంగా ట్రాక్టర్ నడుకుంటూ అంబేద్కర్ సర్కిల్ చేరుకున్న అనంతరం అంబేద్కర్, రాఘవరెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం టీడీపీ నాయకులు,అభిమానులు,రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ మండలంలో మీఅందరికి ఆధారాభిమానాలతో కేడిసిసిబ్యాంకు చైర్మన్ విషువర్ధన్ ఆశీస్సులతో కోడుమూరు నియోజకవర్గంలో నామీద నమ్మకంతో ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి భారీ మెజారిటీతో గెలిపించి మీ అందరికి రుణపడి ఉంటానని తెలిపారు. అన్నదాత సుఖీభవ, గిట్టుబాటుధర,ధాన్యం కొనుగులు, పంట ఇన్సూరెన్స్ వంటి పథకాలు రైతులకు చెప్పిన మాట ప్రకారం కేద్ర నిధులతో కలిపి రాష్ట్ర వాటా మొదటి విడుతగా రూ.7000అందించినఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కిందని విష్ణువర్ధన్ రెడ్డి ఆన్నారు. ఈకార్యక్రమం టీడీపీ మండల కన్వినర్ చంద్రశేఖర్, గూడూరు, కోడుమూరు, కర్నూల్ మండలాల కన్వినర్లు, కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ చిన్న తిమ్మప్ప,అమర్నాథ్, కో ఆప్షన్ డైరెక్టర్ పౌల్,బెళగల్ ఎంపీటీసీ ఈరన్న గౌడ్, ధనుంజయ్,హరి,భీమన్న వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నీటి మునిగిన వరి, పత్తి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలకు పెద్దకడుబూరు మండలంలో చిన్నతుంభళం. పెద్దకడుబూరు కల్లుకుంట కంభళదిన్నే. జాలవాడీ. మేకడోనా. ముచ్చిగేరి. హెచ్ మురువణీ. గంగులపాడు. చిన్నకడుబూరు. రాగిమాన్ దోడ్డి. నాగలాపురం. దొడ్డిమేకల తదితర గ్రామాలలో పంట పోలాల్లోకి వర్షపునీరు చేరి పత్తి. వరి వేరుశనగ వంటి పంటలు నీటి ముంపునకు గురై తీవ్ర నష్టం వాటిల్లిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మరికొన్ని చోట్ల పంటలు పోలాల్లో నీటి నిల్వ ఉండటం వలన తేమ శాతం అధికమై పంటలు కుళ్ళి పోతున్నాయని అయినా కనీసం మండల వ్యవసాయాదికారి కాని. సిబ్బంది కాని ఏ ఒక్కరు కూడా పంటపోలాలు పై కన్నెత్తి కూడా చూడటం లేదని రైతులు వాపోతున్నారు. అలాగునే చిన్నతుంభళం గ్రామంలో వరి. పత్తి పంటల్లో మోకాలి వరకువర్షపు నీరు చేరడంతో వేలుకు వేలు రూపాయల పెట్టుబడిపెట్టి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖాధికారులు నీటి ముంపునకు గురైన పంటలను పరిశీలించి నష్ట పోయిన పంటలకు నష్టం పరిహారం చెల్లించాలని మండలంలోని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

# ఎరువుల డీలర్ల దుకాణాలపై చర్యలు తీసుకోవాలి

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఎరువుల డీలర్ల దుకాణాలపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మధురెడ్డి, రంగస్వామిలు మాట్లాడుతూ, యూరియా కొరత తక్కువగా ఉందని రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు తగిన సమయంలో యూరియా అందించి ఆదుకోవాలని, నాలుగు బస్తాలకు ఒక యూరియా ఇస్తున్నారు. రైతులకు సరిపడే యూరియా కొరత లేకుండా చూడాలని అధికారులను కోరుతున్నాము. రైతులకు బయో మందులు ఇస్తూ, మోసం చేస్తున్నారు. తక్షణమే డీలర్లు అన్ని మందులు దుకాణాలపై చర్యలు తీసుకోలేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వ అధికారులకు హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వెంకట్ రాముడు, తిప్పన్న, పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# అన్నదాత కళ్ళల్లో ఆనందం చూశాం..

- డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి

**డోన్ ,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ బుధవారం డోన్ నియోజకవర్గంలో వేలాది మంది రైతులు ట్రాక్టర్లు మరియు ఎడ్లబండ్లతో భారీ ర్యాలీని నిర్వహించారు. డోన్ పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుండి పట్టణ వీధుల గుండా జరిగిన ఈ ర్యాలీలో స్వయంగా ఎడ్ల బండిని తోలుకుంటూ రైతులతో పాటు ర్యాలీలో ఒక రైతు బాంధవుడుగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి రైతులు ఆనందంతో పాల్గొన్నారు. ఆ తర్వాత, మార్కెట్ యార్డ్ వద్ద రైతు సంబరసభలో భాగంగా భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశానికి ఆహారం అందించే, మన పంట పొలాలను పచ్చగా ఉంచే, ఎండలోనూ వానలోనూ మీ కష్టమే ఈ భూమికి ప్రాణం మీ చెమటతోనే మన దేశం బతుకుతోందిఅని మన కూటమి ప్రభుత్వం రైతు కోసం కేవలం మాటలతో కాదు చేతల్లో చూపించే కృషితో ముందుకు సాగుతోందన్నారు. ఈ రోజు మనం ఇక్కడ కలుసుకోవ డానికి ముఖ్య కారణం మీ సంక్షేమం కోసం ప్రారంభించిన సూపర్ సిక్స్ ప్రణాళికలో భాగంగా అమలవుతున్న అన్నదాత సుఖీభవ పథకం గురించి మీకు తెలియజేస్తున్నాని అన్నారు. ఈ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి మొత్తం రూ. 20,000 ఆర్థిక సహాయం అందించబడుతుందని, అందులో మొదటి విడతగా రూ. 7,000 మీ బ్యాంకు ఖాతాల్లో జమ అయింది. ఇది మీ పంట సాగుకు, వ్యవసాయ అవసరాలకు తోడ్పడటమే కాకుండా, మీ కుటుంబానికి ఆర్థిక భరోసా కలిగిస్తుందన్నారు. ఈ డబ్బు మీ పంటకు విత్తనాలు కొనడానికైనా, ఎరువులు కొనుగోలు చేయడానికైనాయంత్రాలు అద్దెకు తీసుకోవడానికైనా లేదా మీ కుటుంబ అవసరాల కోసం వినియోగించుకోవడానికైనా



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కోట్ల

ఉపయోగపడుతుంది. మన రైతు చేతిలో డబ్బు ఉంటేనే, గ్రామం పుష్టిగా ఉంటుందిబీ గ్రామం పుష్టిగా ఉంటేనే, రాష్ట్రం బలంగా ఉంటుందన్నారు. మన రైతు బలంగా ఉంటేనే మన ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, మీ కష్టం గౌరవించబడాలని, మీ చెమటకు విలువ లభించాలనే సంకల్పంతో ఈ పథకం రూపుదిద్దుకుంది. ఈ సహాయం మీ జీవితాల్లో సంతోషపు విత్తనాలు నాటుతుందని నమ్ముతున్నామన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే గ్రామం సంతోషంగా ఉంటుందిబీ గ్రామం సంతోషంగా ఉంటేనే రాష్ట్రం వెలుగులు చూస్తుందిబీ రాష్ట్రం వెలుగులు చూస్తేనే దేశం బలపడుతుందన్నారు. రాబోయే రోజుల్లో రైతు అభివృద్ధి కోసం మరిన్ని పథకాలు, మరిన్ని సదుపాయాలు మీ ముందుకు తీసుకురానున్నామన్నారు. ఎందుకంటే మీ అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి. రైతు గెలిస్తే దేశం గౌరవిస్తుంది రైతు నవ్వితే అందరం నవ్వుతాం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వై. నాగేవ్వరయాదవ్, వలసల రామకృష్ణ , టిఈ. పెద్ద కేశవయ్య గౌడ్, కోట్రికే ఫణి రాజ్, ఓబులాపురం శేషిరెడ్డి, రాజా నారాయణమూర్తి, దేవరబండ నారాయణగౌడు, కమలాపురం సర్పంచ్ అర్జున్‌రెడ్డి, నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి విజయభట్టు, తొప్పెల శ్రీనివాసులు, రైతులు, వివిధ గ్రామాల ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయండి



మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** సెప్టెంబరు 4న జరుగ నున్న వినాయక నిమజ్జ నోత్సవం సజావుగా ప్రశా ంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. బుధవారం జరిగిన సమన్వయ సమా వేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాంతిభద్రతల కోసం పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, నిమజ్జనానికి ముందురోజు డ్రైడే అమలు చేయాలని, బారికేడింగ్, రోడ్ల మరమత్తులు, కేబుల్ తీగల తొలగింపు పనులు పూర్తి చేయాలని, కెసి కెనాల్‌లో తగిన నీటి ప్రవాహం ఉండేలా చూడాలని, క్రేన్‌లు, డ్రైవర్లు, మెకానిక్‌లు సిద్ధంగా ఉంచి ఫిట్‌నెస్ సర్టిఫికేషన్ చేయాలన్నారు. ఘాట్‌ల వద్ద లైఫ్ జాకెట్లు, బోట్లు, ఈతగాళ్లు, అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌తో సమాచారాన్ని అందించాలని తెలియజేశారు. అలాగే ఎస్పి విక్రాంత్‌పాటిల్ మాట్లాడుతూ అన్ని ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఉంటుందని మండపాల ఏర్పాటు, సిసి టివి అమలు, ట్రాఫిక్ సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రోడ్లపై ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలు పెట్టవద్దని హెచ్చరించారు.

# ఉప ఎన్నికల్లో ఓటర్ల ఉత్సాహం.. స్వేచ్ఛా ఓటుతో కొత్త అధ్యాయం..



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట, పులివెందుల జడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో ఈసారి ఓటర్ల పాత్ర చరి త్ర సృష్టించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు స్వేచ్ఛగా ఎటు వంటి భయభ్రాంతులకు లోనుకాకుండ పోలింగ్ బూత్‌లకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ ఇది రాష్ట్ర ప్రజాస్వామ్య చరిత్రలో కొత్త అధ్యాయమని పేర్కొన్నారు. పులివెందులలో గతంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం దాదాపుగా లేనిపరిస్థితి ఉండేదని కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు పూర్తి స్వేచ్ఛ కల్పించిందని అన్నారు. అలాగే టిడిపి నాయకులు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓటు అనేది ప్రజాస్వామ్యంలో పవిత్రమైన హక్కు దానిని ఎవరు అడ్డుకోకూడదని ఈ ఉప ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం ఏర్పడడం ఒక గొప్ప పరిణామమన్నారు. ఇది భవిష్యత్తు ఎన్నికలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. అలాగే ప్రజల తీర్పు ఎల్లప్పుడు నిజాయితీతో పనిచేసే నాయకులకే అనుకూలిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నామినేటెడ్ పదవుల కేటాయింపులో జిల్లాకు ప్రాధాన్యతనిచ్చినా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లాలో ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో ఆకెపోగు ప్రభాకర్ ఎస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, విక్రమసింహ బొందిలి అభివృద్ధి సంస్థ చైర్మన్, కె పార్వతమ్మ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అభివృద్ధి సంస్థ చైర్మన్ నియామకాలు సంతోషకరంగా పేర్కొన్నారు.

# వరద నియంత్రణ చర్యలలో నిర్లక్ష్యం తగదు : సబ్ కలెక్టర్

- గాజులదిన్నె ప్రాజెక్టును పరిశీలించిన సబ్ కలెక్టర్



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం వర్షాలు ఎక్కువగా కురుస్తున్నా యి కావున వరద నియంత్రణ, సహాయక చర్యలు చేపట్టే సమయం లో అధికారులు, సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అన్నారు. బుధవారం గాజులదిన్నె ప్రాజెక్టును ఆయన సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. క్రష్ట గేట్లను ఆయన పరిశీలించారు. గేట్ల పనితీరు ఎలా ఉంది, ప్రస్తుతం ప్రాజెక్టులో ఎన్ని టీఎంసీల నీరు ఉంది. నిల్వ సామర్థ్యం ఎంత, భద్రత పనితీరు ఏలా పనిచేస్తుంది, ప్రాజెక్టులోకి నీటి ప్రవాహం నియంత్రణ తీరు ఎలా ఉంది అని జీడీపీ ఇరిగేషన్ ఏఈ మహమ్మద్ ఆలీ అడిగారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 1.8 టీఎంసీ నీరు ఉందని ప్రస్తుతం ప్రాజెక్ట్ నీటి నిలువ కెపాసిటి 4.5 టీఎంసీ అని ఆరుగేట్లలో నాలుగు గేట్లు సక్రమంగా పనిచేస్తున్నాయని సబ్ కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రాజెక్టులోకి హంద్రీనది ద్వార ప్రస్తుతం 150 క్యూసెక్కుల నీరు వస్తుండగా, హంద్రీనీవా పథకం నుంచి 160 క్యూసెక్కులు, తుంగభద్రదిగువ కాలువ నుంచి 84 క్యూసెక్కులు చేరుతున్నాయన్నారు. అలాగే ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి! వివిధ మర్మత్తులు, వర్షాల సమయంలో ఇరిగేషన్ అధికారులు తీసుకోవలసిన చర్యలను జాగ్రత్తలను సబ్ కలెక్టర్ ఇరిగేషన్ సిబ్బంది కి సూచించారు. అత్యవసర ప్రణాళికపై పూర్తి నివేదిక తీసుకున్నారు. ప్రాజెక్టు వద్ద ఖచ్చితంగా భద్రతాప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ప్రాజెక్టు చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని చెప్పారు. వరదనీరు ఎంత వస్తుంది అన్నది ఎప్పటి కప్పుడు పరిశీలించాలని ఇరిగేషన్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి, ఉగ్రనరసింహుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న వాగు, వంకలు



పొంగిపొరుతున్న భవనాశి వాగు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు డివిజ న్ పరిధిలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగి వర ద ప్రవాహంతో నిండుకున్నాయి. బుధవారం తెల్లవారు జాము నుంచి కురిసిన వర్షంతో ఒక్కసారిగా వాగులు , వంకలు పొంగిపోర్లి రోడ్లపై వరద నీరు రావడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. అలాగే భారీ వర్షాలకు విఆర్‌ఎస్పి ప్రాజెక్టు నిండడంతో గేట్లు తెరిచి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో ఆత్మకూరు పట్టణ శివార్లలోని భవనాశి వాగు, సిద్దాపురం వాగు, కొత్తపల్లి మండల నందికుంట వద్ద, శివపురం వాగులు పొంగి పొర్లడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షం కారణంగా స్తంబాలు పడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వల్ల చీకట్లో గ్రామాలు మగ్గుతున్నాయి. దీంతో ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు విద్యుత్ అంతరాయంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ప్రజలు , రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. వాగులు , వంకల వద్ద వరద నీటిని పరిశీలించిన తహశీల్దార్ రత్నరాధిక, ఎస్ఐ నారాయణ రెడ్డిలు పరిశీలించి దాటేట ప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే రైతులు పొలాలకు వెళ్ళినప్పుడు విద్యుత్ స్థంబాలను, తీగలను పరిశీలించాలని, అలాగే ప్రజలు గోడలు చెమ్మదిగితే విద్యుత్ ష్యాట్ సర్క్యూట్ కాకుం డా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్ని సూచిం చారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోని అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇదిలా ఉంటే కొత్తపల్లి మండల పాలెంచెరువు గ్రామానికి వెళ్లే విద్యుత్ లైన్‌లో రెండు స్తంభాలు పడిపోవడంతో మూడు రోజు లుగా విద్యుత్ సరఫరా నిలియిపోయింది. మూడు రోజుల నుంచి విద్యుత్ లేకపోవడం తో పాలెంచెరువు గ్రామస్తులు చీకట్లో బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉండడం వల్ల పాలెం చెరువు గ్రామస్తులు దోమలతో పాటు, అటవీ జంతువుల గ్రామాల్లోకి ప్రవేశిస్తాయోమోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. అధికా రులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




భవనాశి వాగు వద్ద వరదప్రవాహాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్ రత్నరాధిక, ఎస్ఐ నారాయణ రెడ్డి

**కర్నూలు జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి లిమిటెడ్, నంద్యాల**

రిజిష్టర్ నెం.AMC/KNL/DCO/2002/367

విజయ **సమితి 38వ వార్షిక సర్వసభ్య సమావేశపు నోటీసు** VIJAYA®

(ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘముల చట్టం 1995, సెక్షన్ 20,24(1) మరియు సమితి బైలా నెం.18(3)ననుసరించి)

R.C.No.467/MD/P&I/Union/2007 తేది : 09-08-2025

ఇందుమూలముగా కర్నూలు జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి లిమిటెడ్ పరిధి యందలి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘముల అధ్యక్షులకు తెలియజేయడమేమనగా, సమితి 38వ వార్షిక సర్వసభ్య సమావేశం 2025వ సంవత్సరమునకు గాను 28-08-2025వ తేదీన ఉదయం : 11 గంటలకు నంద్యాల సమితి పరిపాలన భవనము ఆవరణమున గల మీటింగ్ హాలు నందు ఏర్పాటు చేయడమైనది.

కావున సమితి యందు సభ్యత్వం పొందిన పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘముల అధ్యక్షులు పై ఉదహరింపబడిన సర్వ సభ్య సమావేశమునకు తప్పక హాజరై సభను జయప్రదం గావించవలసినదిగా కోరడమైనది.

శ్రీ జి. ప్రదీప్‌కుమార్
మేనేజింగ్ డైరెక్టర్